# ప్రజా నేత మదన్‌లాల్ కు కన్నీటి నివాళులు





- మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ సంస్మరణ సభలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- మదన్ లాల్ మరణం గిరిజనులకు తీరని లోటు...ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య
- మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కు జన నీరాజనం
- ఈర్లపుడిలో మదన్ లాల్ చిత్రపటానికి ప్రముఖుల ఘన నివాళులు
- మదన్ లాల్ కుటుంబ సభ్యులకు ప్రముఖుల పరామర్శ


**ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్**




వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ మరణంతో తాము ఒక మంచి స్నేహితుడిని, గిరిజనుల పట్ల ఒక విజన్ ఉన్న నాయకుని కోల్పోయామని కొత్తగూడెం, ఇల్లందు శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య అన్నారు. ప్రజా నాయకుడు, పేద ప్రజల ఆశాజ్యోతి, దళిత, గిరిజన, మైనారిటీ, వెనుకబడిన వర్గాల ఆత్మబంధువు, వైరా మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి భానోత్ మదన్ లాల్ కు జిల్లా, రాష్ట్ర ప్రముఖులు ఘనంగా నివాళు లర్పించారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ సంస్మరణ సభ ఆయన స్వగ్రామం ఈర్లపూడిలో వేలాదిమంది వివిధ రకాల సామాజిక, రాజకీయ, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాల అశ్రునయాల నడుమ సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం, ల్లందు ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాగం హేమంత రావు, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, డి సి సిబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం తదితర ప్రముఖులు హాజరై మదన్ లాల్ చిత్రపటానికి ఘనంగా కన్నీటి నివాళు లర్పించారు.






## రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన మదన్ లాల్ అభిమానులు

దళిత, గిరిజన, మైనారిటీ, వెనుకబడిన వర్గాల ఆత్మబంధువు, వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ దశదినకర్మ సందర్భంగా ఆదివారం ఆయన స్వగ్రామం ఈర్లపూడి గ్రామంలో వేలాది మంది బడుగు, బలహీన వర్గాల ప్రజలు కన్నీటి నివాళులు అర్పించారు. మదన్ లాల్ స్వగ్రామం ఈర్లపూడిలో ఏర్పాటుచేసిన దశదినకర్మ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలు చల్లి ఘనంగా నివాళు లర్పించారు. అనేకమంది మదన్ లాల్ చిత్రపటం వద్ద కన్నీటి పర్యంతమయ్యారు. పేద ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకొని కొనియాడారు. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యేగా, నియోజకవర్గ ఇన్చార్జిగా, మదన్ లాల్ చేసిన సేవలు కలకాలం ప్రజలకు నిలిచిపోతాయని వారు అన్నారు. ముఖ్యంగా దళిత, గిరిజన వర్గాల ప్రజలకు మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ చేసిన సేవలు చరిత్రలో నిలిచిపోతాయని వారు తెలిపారు. మదన్ లాల్ గారి మరణం అణగారిన వర్గాలకు తీరనిలోటని పలువురు ప్రముఖులు ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాంతం విలువైన రాజకీయాలకు కట్టుబడి తన జీవన ప్రయాణాన్ని కొనసాగించిన మదన్ లాల్ నేటి రాజకీయ నాయకులకు ఒక మార్గదర్శి అన్నారు. వైరా నియోజకవర్గ అభివృద్ధి తో పాటు, రాష్ట్రం, జిల్లాలోని గిరిజనుల సంక్షేమానికి మదన్ లాల్ అనేక విధాలుగా కృషి చేశారని గుర్తు చేసుకున్నారు.

## మదన్ లాల్ కుటుంబ సభ్యులకు ప్రముఖుల ఓదార్పు..

ఆదివారం ఈర్లపుడిలో జరిగిన మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ సంస్మరణ సభ(దశదిన కర్మ) కు హాజరైన పలువురు ప్రముఖులు మదన్ లాల్ సతీమణి మంజుల, ఆయన కుమారుడు బానోత్ మృగేందర్ లాల్(ఐఏఎస్), ఆయన సతీమణి శ్వేత సుమన్ (ఐఏఎస్), మన కుమార్తె మనీషా లక్ష్మి, అల్లుడు అశోక్ నాయక్, బావలు, అక్కలు, చెల్లెళ్లు సోమ్లా నాయక్, కాంతి భాయి, భావ సింగ్ జమునబాయి, ప్రతాప్ సింగ్ కరుణా బాయి, ఆయన అన్నయ్యలు బానోత్ రామకోటి అనసూయ, బానోత్ సుందర్ లాల్ శైలజ, తమ్ముళ్ళు, మరదలు మంజుల, మంగీలాల్ సుజాత, మోతిలాల్ ప్రమీల, మణిలాల్ భార్గవి, తదితరులకు పలువురు తమ సంతాపం తెలియజేశారు

## శాసనసభలో గిరిజనుల హక్కుల కోసం గళం విప్పిన గొప్ప నాయకుడు...

శాసనసభలో గిరిజనుల హక్కుల కోసం అనేక సందర్భాల్లో తన గళం విప్పి గిరిజన బిడ్డలకు కావలసిన హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగించారని పలువురు గిరిజన సంఘాల నాయకులు గుర్తు చేసుకున్నారు. ప్రధానంగా వైరా నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధి జరిగిందంటే దానికి కారణం బానోత్ మదన్ లాల్ గారు మాత్రమేనని అన్నారు. ఆయన మరణంతో ఖమ్మం జిల్లాతో పాటు వైరా నియోజకవర్గం ఒక గొప్ప మనసున్న నాయకుడిని కోల్పోయిందని కొనియాడారు. మదన్ లాల్ సేవలను రాజకీయ నాయకులు, ఉద్యోగులు గుర్తుచేసుకొని కన్నీటి పర్యంతమయ్యారు. భౌతికంగా మదన్ లాల్ లేకపోయినప్పటికీ ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఆయన ప్రజల కోసం చేసిన సంక్షేమం ముఖ్యంగా వైరాభివృద్ధికి చేసినటువంటి ఎన్నో కార్యక్రమాలు నిత్యం ప్రజలకు ఆయనను గుర్తు చేస్తూనే ఉంటాయని ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా తో పాటు వివిధ జిల్లాలకు చెందిన దళిత, గిరిజన, వెనుకబడిన, మైనారిటీ వర్గాలకు చెందిన రాజకీయ, సామాజిక, ప్రముఖులు మదన్ లాల్ చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మదన్ సింగ్, డాక్టర్ దేవేందర్, ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు భానోత్ భద్రునాయక్, రఘునాథ పాలెం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరూ నాయక్, ఎల్ హెచ్ పీ ఎస్ నాయకులు కేశవ నాయక్, ఫ్రీలాన్స్ జర్నలిస్టు వనం నాగయ్య(కెరటం న్యూస్), తదితరులు పాల్గొన్నారు.